# ఆదిలాబాద్ వార్త

ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

శనివారం 18, మార్చి 2023 8 పేజీలు




## పోలీసు సిబ్బందికి పతకాలు అందజేత



2 లో..



వివరాలు 2 లో..

## గొంతు తడపని మిషన్ భగీరథ

-వేసవి ప్రారంభానికి ముందే తాగునీటి ఇబ్బందులు
-అస్తవస్యస్థంగా పైపులైన్ల తాగునీరు అందించడంలో అధికారులు విఫలం
-పట్టించుకోని పాలకులు, పర్యవేక్షణలో అధికారుల నిర్లక్ష్యం
-ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంట్రాక్టర్లకు కాసులు, అధికారులకు కమీషన్లకు కురిపిస్తున్న పథకం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

గ్రామాల్లో స్వచ్ఛమైన తాగునీరందించి, ప్రజలను సంపూర్ణ ఆరోగ్యవంతులను చేసేందుకు ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకం.. అధికారుల నిర్లక్ష్యం కారణంగా అనుకున్న లక్ష్యాన్ని చేరడంలో విఫలమై పోయింది. దీంతో మిషన్ భగీరథ పథకం జిల్లా ప్రజల తాగునీటి కష్టాలు తీర్చడంలేదు. కోట్ల రూపాయల ఖర్చు చేసి చేపట్టిన ఈ పథకం విఫలమైందని చెప్పుకోవచ్చు.



2 లో..

## వాన బీభత్సం



నియోజకవర్గంలో ఈదురు గాలుల వాన
- నేలరాలిన మామిడి పళ్లు
- తడిసిన పసుపు, పడిపోయిన మొక్కజొన్న

ఖానాపూర్, ప్రభాతవార్త :

ఖానాపూర్ నియోజకవర్గంలో కొన్నిచోట్ల గురువారం రాత్రి వాన దంచికొట్టింది. ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వర్షానికి రైతులు తీవ్రంగా నష్టపోయారు. పలుచోట్ల పిడుగులతో కూడిన వర్షాలు పడ్డాయి. చేతికొచ్చిన కూరగాయలు, వరి, మొక్కజొన్న పంటలు నేలకొరిగాయి. మామిడితోటలు దెబ్బతిన్నాయి. గాలులకు చెట్లు విరిగిపడ్డాయి. రాత్రి చాలా ప్రాంతాలలో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. అకాల వర్షాలతో తమకు నష్టం తప్పడం లేదని ఖానాపూర్ నియోజకవర్గంలోని వివిధ మంలాలకు చెందిన మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




## రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం



- పోలీస్ స్టేషన్‌లో ప్రతిక్షణం అప్రమత్తతగా ఉండాలి
- జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి

2 లో..

ఆదిలాబాద్, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టాయని జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని సమావేశ మందిరంలో జిల్లా పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

## ప్రతి ఒక్కరూ శిక్షణ కలిగి ఉండాలి



2 లో..

ఆదిలాబాద్, ప్రభాతవార్త: అత్యవసర సమయంలో సీపీఆర్ సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ శిక్షణ కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలో రిమ్స్ ఆస్పత్రిలో సీపీఆర్ సేవలపై పోలీసు, వైద్య విద్యార్థులు, వైద్యాధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు.



2 లో..

-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

## రెండు పడక గదుల ఇండ్ల పథకం మొదటి దశలో 330 మంది లబ్ధిదారుల ఎంపిక

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

మొదటి దశలో 330 మంది లబ్ధిదారులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.



## తెలంగాణ వచ్చాకే ఆలయాలకు మహర్ధశ

- రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

2 లో..

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

తెలంగాణ వచ్చాకే ఆలయాలకు మహర్ధశ వచ్చిందని రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున నిర్మల్ నియోజకవర్గం దిలావర్‌పూర్ మండలం గుండంపల్లి గ్రామంలో 15 లక్షల వ్యయంతో పున: నిర్మించిన శ్రీ మల్లన్న స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చాక తెలంగాణలో దేవాలయాలకు మహర్ధశ వచ్చిందన్నారు.

# వాన భీభత్సం

**మొదటిపేజీ తరువాయి :** ఈదురుగాలులతో కూడిన వర్షాల వల్ల నష్టపోయిన మామిడి, ఇతర పంటల రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఈదురుగాలుల ప్రభావం వల్ల అంతంత మాత్రంగా ఉన్న మామిడి పంట పూర్తిగా రాలిపోవడం బాధాకరమన్నారు. చాలాచోట్ల చెట్లు కూడా విరిగిపోవడం చాలా దురదృష్టకరమన్నారు. ఈదురుగాలుల వల్ల మామిడి పంట నష్టపోయిన రైతులను అన్నిరకాలుగా ఆదుకోవాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటనష్ట నివేదికలు తయారుచేసేనందుకు జిల్లా ఉద్యానవన అధికారులను పంపాలని, నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో గాలుల ప్రభావం ఎక్కువగా ఉందన్నారు. కన్నబిడ్డలా





పెంచుకుంటున్న మామిడి తోటలు కళ్లముందర చెల్లాచెదురు అవడం చాలా మంది రైతుల్లో ఆ బాధ వర్ణణాతీమన్నారు. మామిడి తదితర పంటనష్టాలనఉ ఉద్యానవన శాఖ అధికారులు వ్యవసాయశాఖ, ఎమ్మెల్యే, మంత్రివర్యుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే నష్టపరిహారం అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పుడు జరిగిన మామిడి పంట, చెట్లు దెబ్బతిని పడిపోవడంతో పూర్తిస్థాయిలో నివేదికలు తయారుచేయించి, త్వరగా ప్రభుత్వానికి అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని నష్టపోయిన ప్రతీ రైతుకు పూర్తిగా నేలకొరిగిన చెట్లకు 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు. వచ్చే మూడు నాలుగు రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు చేపడితే పంటలకు నష్టం వాటిల్లకుండా ఉండే అవకాశం ఉంది అంటున్నారు అధికారులు.

**తీవ్రంగా నష్టపోయాం : బుర్ర రాజకుమార్, మాసాయిపేట్**

నిన్న రాత్రి కురిసిన వర్షాలకు మామిడి కాయలు అన్ని రాలిపోయి తీవ్రంగా నష్టపోయాం. ఇంకా కొద్ది రోజులు ఆగితే పంట మొత్తం చేతికి వస్తుందనే సమయంలో అనుకోకుండా వర్షం, ఈదురు గాలులు వచ్చి, మామిడి రైతులను తీవ్ర నష్టానికి గురిచేశాయి. వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అన్నారు.

## పోలీసు సిబ్బందికి పతకాలు అందజేత

**- సాయుధ సిబ్బందికి మామిడి మొక్కల సంరక్షణ బాధ్యతలు అప్పగింత**

**- జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:




శుక్రవారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో భారతదేశానికి స్వాతంత్ర సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పోలీసు సిబ్బందికి ప్రతి ఒక్కరికి పతకాలను అందజేస్తుంది. ఈసందర్భంగా వచ్చిన పతకాలను సిబ్బంది అందరికీ జిల్లా ఎస్పీ స్వయంగా అందించి అభినందించారు. పోలీసు సిబ్బంది ప్రతి రోజు రేయింబవళ్లు కష్టపడుతూ ప్రజల కోసం అనుక్షణం విధులు నిర్వర్తిస్తుంటారని గుర్తు చేశారు. అదేవిధంగా సాయుధదళంలో విధులు నిర్వహిస్తున్నన్న 250 మంది సిబ్బందికి గత మూడు సంవత్సరాలుగా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో నాటిన మామిడి మొక్కల యొక్క సంరక్షణ పూర్తి బాధ్యతలు అప్పగించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎస్ శ్రీనివాస్‌రావు, బి.రాములు నాయక్, డీఎస్పీలు ఉమేందర్, ఉమా మహేశ్వర్‌రావు, పోతారం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మందిర వార్షికోత్సవం

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :



పట్టణంలోని న్యూకాలనీలో గల అయ్యప్ప స్వామి మందిరం యొక్క 21వ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా ఉదయం 5 గంటల నుండి చండీహోమం, పూర్ణాహుతి,మహా హారతి కార్యక్రమాన్ని వేద పండితులచే నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయాన్ని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమానికి సిర్పూర్ నియోజకవర్గ బీజేపి నాయకుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## గొంతు తడపని మిషన్ భగీరథ

**మొదటిపేజీ తరువాయి :** అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, పైపులైన్ల అస్తవ్యస్తం వెరసి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తాగునీటి కష్టాలు ఎదుర్కొనున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చాలా గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్ళ గురించే ప్రజలకు తెలియదు. మరికొన్ని గ్రామంలో నీళ్ళు అందినా తాగటానికి పనికి రాకుండా మురికిగా వస్తున్నాయి. దీంతో కోట్లు ఖర్చు చేసి దేశంలోనే గొప్ప త్రాగునీటి పథకం అని జబ్బలు చర్చుకోవడం తప్పా ప్రజలకు ఒరిగేదేమీ లేదనే విమర్శలు వస్తున్నాయి.

**--గుత్తేదారుల నిర్లక్ష్యం, ఎమ్మెల్యేకు చెప్పినా దక్కని ఫలితం...**

మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ మున్సిపాలిటీలో చాలా వార్డులలో నీటి సరఫరా సరిగా లేదు. చాలా చోట్ల పైపులు పగిలి మురికి నీళ్ళు కలుస్తున్నాయి, రామ్‌నగర్ ఏరియాలో పైపులైను పగిలిపోయిన పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఇంద్రవెల్లి మండలంలోని మారుమూల ప్రాంతాల్లో అయితే చాలా దారుణమైన పరిస్థితి నెలకొన్నది. మండలంలోని దొంగర్ గావ్ గ్రామంలో గత సంవత్సరం నుంచి స్థానిక ఎమ్మెల్యే రేఖా నాయక్ రెండు సార్లు పర్యటించిన తరుణంలో మిషన్ భగీరథ నీరు అందించాలని ఆ గ్రామస్థుల ఫిర్యాదు చేసినా ఫలితం దక్కలేదని గ్రామస్తులు తెలిపారు. నేరడికొండ మండలంలో చిన్న ఇస్పూర్, పెద్ద ఇస్పూర్, సక్రునాయక్ తండా, పిచరా, కొరటికల్ గ్రామాలలో మిషన్ భగీరథ నీళ్ల రావడం లేదు. వారం రోజులకు ఒక్కసారి మాత్రమే నీళ్లు వస్తాయని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు.

**---రోడ్లను తవ్వేస్తున్నారు, పూడ్చినట్లు బిల్లులు రాసుకుంటున్నారు...**

మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాల్లో పైపులైన్ల విస్తరణ పనులు ఇంకా పూర్తి కాలేదు. మందమర్రి మున్సిపాలిటీలో గత మూడు సంవత్సరాలుగా పనులు కొనసాగుతునే ఉన్నాయి. 24వ వార్డులో వారినికి ఒకసారి మాత్రమే నీటిని అందించడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా పలు గ్రామాల్లో పైపులైన్ కోసం బీటిరోడ్లను తవ్వి ఎక్కడిక్కడ వదిలేశారు. ఏతే అధికారులు గుత్తేదారులకు సహకరిస్తు, తవ్విన గోతులను పూడ్చినట్లు కాకి లెక్కలు రాసుకొని కమిషన్లు తీసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అస్తవ్యస్తంగా గుంతల మయంగా మారిన రోడ్ల విషయంలో స్థానిక నాయకులు సైతం పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

**-----అలుకు పూతకు పనికోస్తున్నాయి...**

జన్నారం, దండేపల్లి మండలాలలోని పలు గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి వినియోగంపై క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగింది. ప్రజల నుంచి వచ్చిన సమాధానం వింటే మిషన్ భగీరథ పథకం పై అధికారుల నిర్లక్ష్యం తేటతెల్లమైంది. శుద్ధజలాలని సరఫరా చేస్తున్న త్రాగునీరు మురికిగా ఉండటంతో ఇంటి పరిసరాల్లో శుభ్రం చేసుకోవడానికి, అలుకు పూతలకు వాడుతున్నారు. మరికొందరు కొత్తిమీర, ఉల్లి నారు మడులకు వినియోగిస్తున్నారు. మిసన్ భగీరథ నీరు తాగుతారని మంచి నీరని చాలా ఠగామల్లో ప్రజలకు ఇంకా తెలియదు. ఇది అధికారులు నిర్లక్ష్యమై అవుతుందనండంలో ఎలాంటి సందేహాలు అక్కర్లేదు.

**------జిల్లా స్థాయి అధికారులు స్పందించాలి......**

మిషన్ భగీరథ పథకం ప్రారంభం అయ్యి నాలుగు సంవత్సరాలు పూర్తయిన జిల్లాలో 40 శాతం సైతం పనులు పూర్తికాలేదు. పనులు పూర్తి చేసిన గ్రామల్లో శుద్ధ జలాన్ని అందించే పరిస్థితి లేదు. జిల్లా కలెక్టర్లు స్పందించి ఆయా జిల్లాలో ఉన్న త్రాగునీటి సమస్యలు పరిష్కరించాలని, ఈ పథకంలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం

**మొదటిపేజీ తరువాయి :** ఈసందర్భంగా గత నెలలో జిల్లా వ్యాప్తంగా జరిగిన నేరాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గత నెలలో జిల్లా వ్యాప్తంగా జరిగిన నేరాలపై సమీక్షా నమోదైన కేసుల పురోగతి, వర్టికల్స్, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు, ఎస్‌బీడబ్ల్యూ, సైబర్ క్రైమ్ తదితర అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం మొదటి నుంచి జిల్లా పోలీసులు జిల్లాలో జరిగిన ప్రమాదాలపై సమీక్షలు జరిపి గణనీయంగా ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా విధులు నిర్వర్తిస్తూ ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారని తెలియజేశారు. ప్రతి రోజు సాయంత్రం సమయంలో హైవేలపై, పట్టణాల్లో గ్రామాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ ముఖ్యంగా ద్విచక్ర వాహనాల రోడ్డు ప్రమాదాలను తగ్గించారని తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీలు పరిపాల ఎస్ శ్రీనివాస్‌రావు, ఓఎస్‌డీ బి రాములు నాయక్, డీటీసీసీ సమయ్ జాన్‌రావు, డీఎస్పీలు ఉమేందర్, పోతారాం శ్రీనివాస్, సీఐలు, ఎస్సైలు రిజర్వ్ ఇన్స్ పెక్టర్లు, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ వచ్చాకే ఆలయాలకు మహర్దశ

**మొదటిపేజీ తరువాయి :**



తాను దేవాదాయశాఖ మంత్రిగా రెండోసారి ఉండడం వల్లనే జిల్లాలో ఆలయాలను అభివృద్ధి చేసుకోగలు గుతున్నామన్నారు. గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయానికి 36 లక్షలు, రాజగోపురానికి 45 లక్షలు, ఆంజనేయ స్వామి ఆలయాలకు 30 లక్షలు, భీమన్న ఆలయానికి 10 లక్షలు మంజూరు చేశామని తెలిపారు. మల్లన్న ఆలయానికి ఐదు లక్షలు కాంపౌండ్ వాల్‌కు మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం నిర్మల్ మండలం ముక్తాపూర్ గ్రామంలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి నూతనత దేవాదలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మంత్రి అల్లోల పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మామడ మండలం పరిమండల్ గ్రామం రామగుట్ట పైన రూ.60 లక్షల వ్యయంతో పున: నిర్మించిన శ్రీ రామాలయం విగ్రహ ప్రతిష్ఠాపన, ఆలయ పున: ప్రారంభం కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పాల్గొన్నారు. నూతనంగా ప్రతిష్టాపన చేసిన విగ్రహాలకు మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయ ఆవరణలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణంలో మంత్రి పాల్గొన్నారు. మామడ మండలంలో మొత్తం 12 కోట్ల నిధులను వెచ్చించి దేవాలయాలను అభివృద్ధి చేసినట్లు మంత్రి తెలిపారు.

## ప్రతి ఒక్కరూ శిక్షణ కలిగి ఉండాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



అత్యవసర సమయంలో సీపీఆర్ సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ శిక్షణ కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలో రిమ్స్ ఆస్పత్రిలో సీపీఆర్ సేవల పై పోలీసు, వైద్య విద్యార్థులు, వైద్యాధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఆదిలాబాద్ డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, రిమ్స్ సంచాలకులు జైసింగ్ రాథోడ్, ప్రోగ్రామ్ అధికారి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్‌లో బీజేపీ విజయోత్సవ సంబరాలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ బలపర్చిన హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబాబాద్ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఏవీఎన్ రెడ్డి విజయవం సాధించడం పట్ల శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రలో ఆ పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ రాబోవు



తెలంగాణ సార్వత్రిక ఎన్నికలకు టీచర్స్ ఎమ్మెల్సీ గెలుపు నాంది కాబోతుందని, యావత్ తెలంగాణ ప్రజలు భారతీయ జనతాపార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, ప్రధాని నరేంద్రమోడీ సారథ్యంలో భారతదేశం విశ్వ గురువుగా ముందుకు సాగుతున్న తరుణంలో బీజేపీపైన విశ్వాసం ఉంచి రాబోయే ఎన్నికలలో టీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు.

# నిర్మల్ వార్త

## అగ్గి తెగులు నివారణపై రైతులకు అవగాహన సదస్సు

ముధోల్, ప్రభాతవార్త:



ముధోల్ మండలంలోని వితోలి గ్రామ రైతు వేదికలో రైతులకు వరిలో అగ్గి తెగులు నివారణపై వ్యవసాయ అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. యూరియా అధిక మోతాదులో వాడడంతో వరిలో అగ్గి తెగులు వస్తున్నందున అగ్గి తెలుగు లక్షణాలు కనిపిస్తే ట్రేయి సక్లజోల్ మందు వాడాలని, ఒకవేళ వరిలో అగ్గి తెగులు ఉధృతంగా ఉంటే డ్రై స్లీజోల్, పికాక్సీ, స్ట్రోబిన్ వాడాలని, ఏడిఎ ఇంద్రసేన్ రైతులకు సూచించారు. యూరియాను రైతులు నిర్ణీత మోతాదులో వాడాలని సూచించారు. ఇందులో మండల వ్యవసాయ అధికారి భాస్కర్ నాయక్, గ్రామ వ్యవసాయ అధికారి సిరాజ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రథమ పరీక్షలో 620 మంది విద్యార్థులు గైర్హాజరు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలో 620 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయినట్లు మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరుశురాం తెలిపారు. శుక్రవారం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఆంగ్ల పరీక్షకు 7462 మంది విద్యార్థులు ఉండగా 6842 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 620 మంది పరీక్షకు హాజరుకాలేదు. జనరల్ విభాగంలో 6067 విద్యార్థులకు గాను 5741 మంది విద్యార్థులు పరీక్ష రాయగా ఒకేషనల్ విభాగంలో 1395 విద్యార్థులకు గాను 1101 మంది విద్యారుథలు పరీక్షను రాశారని తెలిపారు.

### దిలావర్‌పూర్ కళాశాలలో 17 మంది విద్యార్థులు గైర్హాజరు :

నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షకు 276 మంది విద్యార్థులు హాజరు కాగా 17 మంది విద్యార్థులు గైర్హాజరవడం జరిగిందని పరీక్ష కేంద్రప్రధాన నిర్వాహకుడు కందూర్ శంకర్ తెలిపారు.

## ఎంఈవో, కాంప్లెక్స్ హెచ్ఎంలను సస్పెండ్ చేయాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కుభీర్ మండలం ఎంఈవో, కాంప్లెక్స్ హెడ్మాస్టర్, అంతర్నీ పాఠశాల ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలని విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదరశ్శి అరవింద్ మాట్లాడుతూ కుభీర్ మండల వ్యాప్తంగా ఆన్‌లైన్ లొకేషన్‌లో ఉపాధ్యాయులు ఉండడం లేదని, ఎంఈవో నిర్లక్ష్యం మూలంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అంతర్నీ పాఠశాల ఉపాధ్యాయుడు సుభాష్ గత కొన్ని సంవత్సరాల నుంచి పాఠశాలకు రావట్లేదని, ఆన్‌లైన్ లొకేషన్ పెట్టి తన సొంత పనులు చేసుకోవడం జరుగుతుందని అభియోగించారు. సదరు ఉపాధ్యాయుడు పాఠశాలకఉ రానటువంటి విషయం ఎంఈవోకు తెలిపిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బాధ్యులపై చర్యలు తీసుకునఇ సస్పెండ్ చేయాలని, లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హెచ్చరించారు.

## ఆర్టీసీ కార్గో ద్వారా సీతారాముల కళ్యాణ తలంబ్రాలు

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



ఈనెల 30న శ్రీ రామనవమి పురస్కరించుకుని సీతారాముల కళ్యాణ తలంబ్రాలు కార్గో ద్వారా ఆర్టీసీ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్నట్లు డిఎం సాయన్న తెలిపారు. ఈమేరకు నిర్మల్ బస్‌స్టేషన్‌లో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. రూ.116 చెల్లిస్తే సీతారాముల కళ్యాణం అనంతరం ఇంటి వద్దకే కళ్యాణ తలంబ్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందులో కార్గో ఎగ్జిక్యూటివ్ కిశోర్ కుమార్, స్టేషన్ మేనేజర్ మోహన్ పాల్గొన్నారు.

## గోదావరి ఘాట్‌కు వెళ్లే దారిలో తరచూ ప్రమాదాలు

ముధోల్, ప్రభాతవార్త :



బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకునేందుకు రోజు వేల మంది భక్తులు వస్తుంటారు. అయితే ఆలయం నుంచి గోదావరి ఘాట్‌కు వెళ్లే దారిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల ఆర్టీసీ బస్సు, పాఠశాల బస్సు ఢీకొనగా శుక్రవారం ఆర్టీసీ బస్సు,కారు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో అందరూ సురక్షితంగా బయటపడ్డారు. అధికారులు స్పందించి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## పీఏసీఎస్ చైర్మెన్‌గా ఎన్నికైన గంగాధర్‌కు మంత్రి సన్మానం

నిర్మల్ జల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని రాష్ట్ర న్యాయ,అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. నిర్మల్ మండలంలోని ముక్తాపూర్ గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను శుక్రవారం రోజు మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మెన్‌గా ఎన్నికైన బోండ్ల గంగాధర్‌ను మంత్రి శాలువతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఇందులో పిఎసిఎస్ డైరెక్టర్‌లు నవీన్ కుమార్, సుమన్, గంగన్న, వనిత, తదితరులు ఉన్నారు.

## న్యాయవాద పరిషత్ నూతన కమిటి ఎన్నిక

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

న్యాయవాద పరిషత్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా రాంచంద్రరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్.నరేంధర్, ఉపాధ్యక్షులుగా ఎన్.గంగాధర్, కొమ్మాజీ రమణ, కోశాధికారిగా ఎస్.రాజులు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా పలువురు నూతన కమిటికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి మంగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్‌పిలకు ప్రారంభమైన రూమ్ టూ రీడ్ శిక్షణ



నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

నిర్మల్ పట్టణంలోని విద్యాశాఖ కార్యాలయంలో రూమ్ టూ రీడ్ ఆధ్వర్యంలో సీఆర్‌పిలకు రెండు రోజుల శిక్షణ శుక్రవారం ప్రారంభమైంది. రూమ్ టూ రీడ్ సంస్థ సమకూర్చిన లైబ్రరీ పుస్తకాలపై జిల్లాలోని 48 కాంప్లెక్స్ నుంచి హాజరైన 48 మంది సీఆర్‌పిలకు శిక్షణ ఇస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఈ పుస్తకాలనఉ అందించి బాషపై పట్టు సాధించేలా కృషి చేయాలని సంస్థ రాష్ట్ర ఇంచార్జి రాంబాబు ఈ సమావేశంలో పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

టిఎస్‌పిఎస్‌సీ పేపర్ల లీకేజీ వ్యవహారంపై బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేసి అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఆందోళ నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్ మాట్లాడుతూ పేపర్ల లీకేజీ పై ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు.

మంచిర్యాల వార్త

# కారుణ్య నియామకాలతో యువతకు ఉపాధి

-భారత దేశానికే తలమానికం
-యువ ఉద్యోగులు సింగరేణి పురోభివృద్ధికి కృషి చేయాలి
-శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి

నస్పూర్, ప్రభాతవార్త

సింగరేణి సంస్థ కారుణ్య నియామకాలు చేపడుతూ యువతకు ఉపాధి కల్పిస్తుందని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి అన్నారు. కారుణ్య నియామకాలలో భాగంగా శుక్రవారం 47 మంది యువతీ-యువకులకు జియం బి.సంజీవ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ దేశానికే తలమానికమని అన్నారు. నూతనంగా ఉద్యోగంలో చేరుతున్న యువత సర్వేస్‌లో లైట్



జాబ్ కోసం ప్రయత్నం చేయకుండా, గైర్హాజరు కాకుండా క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సూచించారు. యువ ఉద్యోగులు సింగరేణి పురోభివృద్ధికి కృషి చేయాలన్నారు. చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ దిశానిర్దేశంలో సింగరేణి ప్రగతిపథంలో పయనిస్తుందని, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించడానికి ఉద్యోగులు కృషి చేయాలని కోరారు. సీనియర్ ఉద్యోగుల సలహాలు, సూచనలు తీసుకుని పనిలో నైపుణ్యాన్ని సాధించాలని, సింగరేణిని ప్రమాద రహితంగా ఉంచడానికి పాటుపడాలన్నారు. ఇప్పటి వరకు శ్రీరాంపూర్ ఏరియాలో 3183, సింగరేణి వ్యాప్తంగా 10827 మంది అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, అధికారుల సంఘం నాయకులు దేవేందర్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ రమేష్ బాబు, డిజియం(పర్సనల్) పి.అరవింద రావు, సీనియర్ పిఓ పి. కాంతారావు, జియం కార్యాలయ పిట్ కార్యదర్శి పివి రావు, డిప్యూటీ సూపరింటెండెంట్ మాటేటి వెంకట రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎంపిఎఫ్ చిట్టీలు పంపిణీ

నస్పూర్, ప్రభాతవార్త



శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సిఎంపిఎఫ్ చిట్టీలు జియం బి.సంజీవ రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగుల పంపిణీ చిట్టీలను సంబంధిత విభాగాలకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జియం ఎం.త్యాగరాజు, ఏజియం(ఫైనాన్స్) మురళీధర్, ఏరియా ఇంజనీర్ రమేష్ బాబు, డీజీఎం(పర్సనల్)అరవింద రావు, ఎస్టేట్ ఆఫీసర్ వరలక్ష్మి, సీనియర్ పిఓ పి.కాంతారావు, ఐటీ సీనియర్ ప్రోగ్రామర్ శ్రీనివాస్, జనరల్ మేనేజర్ కార్యాలయ పిట్ కార్యదర్శి పివి రావు, ఆకుల అఖిల తదితరులు పాల్గొన్నారు.

# దళిత హక్కుల పోరాట సమితి మహాసభల పోస్టర్ విడుదల

హాజీపూర్, ప్రభాతవార్త



దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రథమ మహాసభల పోస్టర్‌ను జిల్లా కార్యదర్శి దేవి పోచన్న శుక్రవారం మండలంలోని రాపెల్లి స్టేజిలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలు దళితుల అభివృద్ధికి చట్టబద్ధంగా కేటాయించవలసిన 15 శాతం నిధులను ఏనాడు కేటాయించలేదని, కేటాయించిన కొద్దిపాటి నిధులను కూడా దళితుల అభివృద్ధికి ఉపయోగించకుండా ఇతర పథకాలకు మళ్లిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన దళిత బంధు పథకాన్ని 2022-2023 ఆర్థిక సంవత్సరంలో 17700 కోట్లు కేటాయించి, ఖర్చు పెట్టింది మాత్రం 11.3శాతం మాత్రమే ఎస్సీల అభివృద్ధికి ప్రత్యేక నిధి కింద 33937.76 కోట్లు కేటాయించిన ఇప్పటి వరకు ఖర్చు పెట్టింది 33.68శాతం మాత్రమే అని తెలిపారు. 2014 కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో దళితులపైన దాడులు పెరుగుతూ, మనువాద రాజ్యాంగం అమలు చేయడం కుట్రలు జరుగుతున్నాయి అన్నారు. అవకాశం చిక్కినప్పుడల్లా కేంద్ర మంత్రులు ఇతర నాయకులు రాజ్యాంగాన్ని మార్చాలని మాట్లాడుతూ దేశంలో దళితులకు నామమాత్రం నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. అవులకున్న రక్షణ దళితులకు బిజెపి పరిపాలనలో లేదని ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో దళితులు ఆర్థిక రాజకీయ సామాజిక హక్కుల పరిరక్షణ సామాజిక న్యాయం కొరకు కుల వివక్షత నిర్మూలన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ మరింత బలోపేతం చేయాలని నిధులు దారి మళ్ళించకుండా స్వయం ఉపాధి పథకాలు అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన పోరాటాలకు నిర్వహించుకొనుటకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణ ప్రతిష్టను పెంచుకోవడానికి ఈ నెల 31 ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రథమ మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్ర అంజి, మాసు శంకర్, దేవి మోహన్, సల్లూరి లక్ష్మన్, యశ్వంత్ రావు, మేడ లక్ష్మన్, పేట లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం శక్తితో ఎదగడానికి కృషి చేయాలి

-ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్

జన్నారం, ప్రభాతవార్త

యువత స్వయం శక్తితో ఎదగడానికి కృషి చేయాలని ఎమ్మెల్యే రేఖా శ్యామ్ నాయక్ అన్నారు. శుక్రవారం రోజున జన్నారం మండల కేంద్రంలో గ్రీన్ మూన్ రెస్టారెంట్‌ను ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెస్టారెంట్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ యువత స్వయం శక్తితో ఎదగడానికి కృషి చేయడమే కాకుండా తోటి వారికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. అనంతరం రెస్టారెంట్ యాజమాన్యం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సతీష్, బిఆర్ఎస్ పార్టీ కడెం మండల అధ్యక్షుడు జొన్నల చంద్రశేఖర్ గుప్తా, ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు సులువ జనార్ధన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల రాజేష్ యాదవ్, సిపతి ఆనందం, ఇప్ప రాకేష్, మౌలానా రెస్టారెంట్ యాజమాన్యం అజ్మీత్, సాయి, జీత్తు తదితరులు పాల్గొన్నారు.



# శిథిలావస్థలో వాటర్ ట్యాంక్ పట్టించుకోని అధికారులు

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి పట్టణంలో సింగరేణి ఏరియా ఏర్పడిన తర్వాత కార్మికుల నీటి అవసరం నిమిత్తం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర టెంపుల్ ఏరియాలో సుమారు 60,70సంవత్సరాల క్రితం వాటర్ ట్యాంక్ నిర్మించడం జరిగిందని అది ఇప్పుడు శిథిలావస్థకు చేరి దాని పై నుంచి కాంక్రీట్ అప్పుడప్పుడు కింద పడడం జరుగు తుందని కొన్ని ప్రాంతా లలో సిమెంటు మొత్తం ఊడిపోయి లోపల ఉన్న ఇనుప చెవులు బయటకు కనిపిస్తున్నాయని ఇది ఎప్పుడు కూలిపోతుందని తెలియక ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బ్రతుకుతున్నామని మున్సిపాలిటీ అధికారులు కానీ సింగరేణి అధికారులు కానీ వర్షాలు ఎక్కువగా కురిసినప్పుడు మాత్రమే ఈ ట్యాంకు వారికి గుర్తుకు వస్తుందని మిగతా సమయాలలో ఏ అధికారికి కూడా ఈ ట్యాంక్ గుర్తు రాదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు ట్యాంకు పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఇండ్లలో పాచి పని చేసుకుని బ్రతికేవారు గవర్నమెంట్ పెన్షన్ మీద బ్రతికేవారు సుతారి పని చేసుకొనే వారు మామూలు ప్రైవేటు ఉద్యోగం చుసుకుని బ్రతికే వారు ఉన్నందున వారి గురించి ఆలోచించి వారు దారిద్ర రేఖకు దిగువన బ్రతుకుతున్నందువలన ప్రత్యామ్నాయ నివాసాలు చూపించి ట్యాంకును తొలగించవలసిందిగా వారు కోరడమైనది.

# ఆనంద నిలయంలో అన్నదానం

మంచిర్యాల, ప్రభాతవార్త



జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి.మధు సూదన్ నాయక్ తమ్ముడు డి.అశోక్ నాయక్ మృతి చెందినందున ఆయన జ్ఞాపకార్థంగా జిల్లా కేంద్రంలోని చున్నంబట్టి వాడలో గల ఆనంద నియంలో వృద్దు లకు శుక్రవారం రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ స్వయంగా వృద్ధులకు అన్నం వడ్డించి వారితో మాట్లాడడం జరిగింది.

# రోజు రోజుకు ప్రజలకు మరింత చేరువగా విజిత్ రావు

దండేపల్లి రూరల్, ప్రభాతవార్త

దండేపల్లి కొన్ని రోజులుగా దివాకరరావు తనయుడు విజిత్ రావు నియోజకవర్గంలో ఇంటింటి బిఆర్ఎస్ కార్యక్రమం చేపట్టి విషయం తెలిసిందే కార్యక్రమంలో భాగంగా నిన్న దండేపల్లి మండలంలోని గూడెం గ్రామాన్ని సందర్శించారు. ఇంటింటికి ఆయన వెళ్ళి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. కంటి వెలుగు లాంటి ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందరికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజితన రావుతో పాటు సహకార సంఘం అధ్యక్షులు బెడద సురేష్, వైస్ ఎంపీపీ అనిల్ నాయకులు, కానగంటి తిరుపతి, కానగటి శ్రీనివాస్ రాజయ్య, మధు, బిట్లకూరి బాపు వల్లభట్ల శ్రీనివాస్, చింతం తిరుపతి, బిల్లకూరి రమేష్, దమ్మ సృజన్, గంగన్న, దమ్మ సునీల్, మంచు గోపాల్, దమ్మ రాజశేఖర్, కుమార్, బత్తుల శంకరయ్య, అల్లంల కుమార్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇసుక రీచ్ ప్రారంభం

హాజీపూర్, ప్రభాతవార్త

మండలంలోని వేంపల్లి గోదావరిలో ఇసుక రీచ్‌ను ఈ రోజు ఉదయం 9గంటలకు ప్రారంభిస్తున్నట్లు మైనింగ్ ఏడీ ఒక ప్రకటనలో తెలిపారు.

# సింగరేణి ప్రమాదాలు లేని సంస్థగా తీర్చిదిద్దాలి

**- బెల్లంపల్లి ఏరియా జీఎం దేవేందర్‌రెడ్డి**

**ఆసిఫాబాద్,(ప్రభాతవార్త) :**

బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి, మాదారం సివిల్ కార్యాలయాలు, సీహెచ్‌పీల వద్ద సివిల్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన భద్రత వారోత్స వాలకు జీఎం దేవేందర్ ముఖ్య అతిథిగా హాజరై రక్షణతో కూడిన పనులపై ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. భద్రత నియమాల కరపత్రాలను పంపిణీ చేసిన అనంతరం గోలేటి సివిల్ కార్యాలయం నుండి జీఎం కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల భద్రత కోసం సకల సౌకర్యాలు కల్పించడమే కాక పనులు చేసే సమయాల్లో ధరించేందుకు ఖరీదైన పరికరాలను సమకూర్చిందన్నారు. సివిల్ పనుల్లో కూడా ఉద్యోగులు రక్షణ సూత్రాలు పాటిస్తూ సింగరేణి ప్రమాదాలు లేని సంస్థగా తీర్చిదిద్దేందుకు ప్రతిఉద్యోగి కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం కేహెచ్‌ఎన్ గుప్తా,



డీజీఎం సివిల్ ఆర్.సతీష్‌బాబు, డీజీఎం ఐఈడి ఉజ్వల్ కుమార్ బెహరా, ఈఈ రాజేంద్రప్రసాద్, పర్యవేక్షకులు రాజయ్య, శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక వివాహాలు

**కౌటాల,(ప్రభాతవార్త) :**



గిరిజన నూతన వధూవరులకు సామూహిక వివాహాలు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని భీమన్న దేవాలయంలో ఆదివాసి కొలావార్ (మన్నేవార్)కులానికి చెందిన ఏడు జంటలకు సామూహిక వివాహాలు చేయడం ఎంతో శుభపరిణామం అని ఆయన అన్నారు. ఈ రోజుల్లో మధ్య తరగతి కుటుంబాల్లో పెళ్లి చేయడం అంటే పెద్ద ఖర్చుతో కూడిన విషయం అని ఇలాంటి సామూహిక వివాహాలు చేయడం వలన చాలా వరకు ఖర్చులు తగ్గుతాయని పేదింటి బిడ్డలకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ సామూహిక వివాహాలు చేసేందుకు ముందుకు వచ్చిన నిర్వాహకులకు, దాతలకు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పేదింటి బిడ్డలకు సేవ చేసే అవకాశం కల్పించిన భగవంతునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సామూహిక వివాహాలు చేసుకున్న జంటలను కోనప్ప రమాదేవి దంపతులు ఆశీర్వదించి పట్టు వస్త్రాలు అవసరమైన సామాగ్రిని అందించారు. ఇలాంటి శుభ కార్యక్రమాలు ఎవరు చేసినా తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బసర్కర్ విశ్వనాథ్, ఆదివాసి కొలావార్ సంఘం వ్యవస్థాపకుడు సుంకే కిష్టయ్య రాష్ట్ర అధ్యక్షుడు బుర్సా పోశం, కౌటాల, తలోడి సర్పంచ్‌లు మౌనిష్; శంకరమన, ఉప సర్పంచ్ తిరుపతి, ఎస్టీసెల్ అధ్యక్షుడు డబ్బా బాపు, బీఆర్‌ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు నైయాం మహమ్మద్, సంతోష్, రాంచందర్, మధుకర్, డబ్బా గోపాల్, సోళ్ల బాపు, హనుమంతు, రమేష్, సాయి, ఆయా గ్రామాల నుండి వచ్చిన బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐకేపి వీఓఏల వంటా వార్పు

**కాగజ్‌నగర్‌రూరల్, (ప్రభాతవార్త) :**



ఐకేపి వీఓఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16,17,18వ తేదీల్లో మూడు రోజుల చేపట్టిన టోకెన్ సమ్మెలో భాగంగా రెండో రోజు శుక్రవారం కాగజ్‌నగర్ మండలంలోని ఐకేపి కార్యాలయంలో ఐకేపీ వీఓఏలు వంటా వార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షుడు ముంజం ఆనంద్‌కుమార్, ఐకేపి వీఓఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు జ్యోతి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఐకేపి వీఓఏల సమస్యలను పరిష్కరించాలని అనేక సందర్భాల్లో సంబంధిత అధికారులకు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు పరిష్కరించకపోవడం బాధాకరమని అన్నారు. వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతం రూ. 26 వేలు ఇవ్వాలని, రూ. 10లక్షల సాధారణ భీమా ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని, ఆన్‌లైన్ పనులు రద్దుచేయాలని, మహిళా సంఘాలకు బ్యాంక్ వీఎల్‌ఆర్, శ్రీనిధి, వీఎల్‌ఆర్, డబ్బులు ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈనెల 18న శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను వీఓఏలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మండల అధ్యక్ష, కార్యదర్శులు జాడి ధన్‌రాజ్, ముతినేని అంకయ్య, ఐకేపి వీఓఏలు, వడాయి పురుషోత్తం, పత్రయ్య, పొన్న గీత, వనిత, సర్దార్, కళ్యాణి, జాడి రాంచెందర్, మండలంలోని వీఓఏలు పాల్గొన్నారు.

## జర్నలిస్టును పరామర్శించిన వార్త ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో

**కాగజ్‌నగర్, (ప్రభాతవార్త) :**



ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన వార్త విలేకరి కలకుంట్ల శ్రీధర్ తండ్రి అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా శుక్రవారం ఆసిఫాబాద్ పట్టణంలోని సాయినివాడలోని ఆయన నివాసంలో వార్త ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో గోపతి సత్తయ్య, జిల్లాలోని పలు మండలాల జర్నలిస్టులతో కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ నియోజకవర్గ రిపోర్టర్ షఫి ఉల్లా, కెరమెరి రిపోర్టర్ సంజీవ్‌చారి, వాంకిడి రిపోర్టర్ రవీందర్, ప్రజా పాలన ప్రతినిధి సురేష్‌చారి, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

**చింతలమానేపల్లి,(ప్రభాతవార్త) :**



చింతలమానేపల్లి మండల బాబాసాగర్ గ్రామంలో బాల్య వివాహం జరుగుతున్న ముందస్తు సమాచారంతో జిల్లా బాలల సంరక్షణాఇకారి బూర్ల మహేష్ ఆధ్వర్యంలో వివాహాన్ని అడ్డుకొని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేస్తే కలిగే అనార్థాల పట్ల వివరించారు. అనంతరం తల్లి దండ్రుల వద్ద నుండి వయస్సు నిండనిదే వివాహం చేయమని లిఖిత పూర్వకంగా రాయించుకున్నారు. బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. బాల్య వివాహం చేయడానికి కారకులైన వారిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయనున్నట్లు డీసీపీఓ మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహేందర్, ఎస్ఐ విజయ్ కుమార్, చైల్డ్ లైన్ ఇంచార్జి ప్రవీణ్, పంచాయతీ సెక్రటరి గాండ్ల శంకర్ అంగన్‌వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## రైతులు ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలి

**- మండల వ్యవసాయాధికారి రామకృష్ణ**

**కాగజ్‌నగర్‌రూరల్,(ప్రభాతవార్త) :**



పీఎం కిసాన్ డబ్బులు కానీ రైతులు ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని కాగజ్‌నగర్ మండల వ్యవసాయాధికారి రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని కడంబ, గన్నారం,ఆరెగూడ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం కిసాన్ డబ్బులు జమకాని రైతులు ఆందోలన చెందాల్సిన అవసరం లేదని ఇప్పటి వరకు ఈ కేవైసీ చేసుకోని రైతులు సమీపంలోని మీ సేవా సెంటర్‌లలో లేదా క్లస్టర్ల ఏఈఓలను కలిసి ఈకేవైసీ చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఆయిల్‌పామ్ సాగు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు, వేసవిలో దుక్కులు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శైలేష్, రైతులు పాల్గొన్నారు.

## అంతర పంటల వల్ల అధిక లాభాలు

**తిర్యాని,(ప్రభాతవార్త):**



అంతర పంటల వల్ల అధిక లాభాలను పొందవచ్చుని రైతులు అంతర పంటలపై దృష్టి సారించాలని నాబర్డు అధికారి సాల్మన్ ఖాన్ రైతులకు సూచించారు. శుక్రవారం తిర్యాని మండలంలో సిపిఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో ట్రైబల్ డెవలప్‌మెంట్ నిధుల ద్వారా నిర్వహిస్తున్న మాతోట కార్యక్రమాన్ని నాబర్డు అధికారులు పరిశీలించారు. రైతులు సాగు చేస్తున్న తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతోట కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని రైతులు ఆర్థికంగా ఎదగాలన్నారు. అలాగే ఆహర పంటలపై, చిరుధాన్యాల సాగుపై దృష్టి సారించాలని రైతులకు సూచించారు. సిపిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాతోట కార్యక్రమాల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎఫ్ సంస్థ సీనియర్ ప్రోగ్రాం అధికారి డి శ్రీనివాసులు, పివో చంద్రకాంత్, ఎస్‌పిసి కుమార్, గుడిపేట్ సర్పంచ్ జంగుబాయి, సిపిఎఫ్ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు మహేందర్, కైలాష్, నాబర్డు ఎనిమిరేటర్ విజయ్, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోనేరు కోనప్పను కలిసిన జిల్లా అటవీశాఖ అధికారి

**కాగజ్‌నగర్,(ప్రభాతవార్త) :**



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అటవీశాఖ అధికారిగా నీరజ్ కుమార్ టిబ్రేవాల్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా అటవీశాఖ నీరజ్‌కుమార్ టిబ్రేవాల్ ఎమ్మెల్యే కోనేరు కోనప్పను కలిసి పలు విషయాలు చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అటవీశాఖ అధికారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ ఎఫ్‌డీవో విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

**- జూనియర్ సివిల్ జడ్జి బి హుస్సేన్**

బోథ్, ప్రభాతవార్త:

మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే నవ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని బోథ్ జూనియర్ సివిల్ జడ్జి బి హుస్సన్ పేర్కొన్నారరు. ఈసందర్భంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవంలో భాగంగా శుక్రవారం న్యాయ సేవాధికార సంస్థ బోథ్ ఆధ్వర్యంలో మండలంలోని బాబెర గ్రామంలో సర్పంచ్ సెడ్మాకి సురేష్ అధ్యక్షతన గ్రామస్తులకు చట్టాల గురించి అవగాహన నిర్వహించారు. ఈసందర్భంగా జడ్జి మాట్లా డుతూ అనాదిగా వస్తున్నా ఆచార వ్యవహా రాలను పాటిస్తూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో పురుషులతో పాటు మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సురేష్, బార్ అసోసియేషన్, సెక్రటరీ పంద్రం శంకర్, న్యాయవాది ఆడెపు హరీష్, కుమ్మరి విజయ్, సెక్రటరీ పాల్గొన్నారు.



# టీచర్ల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

నేరడిగొండ, ప్రభాతవార్త:

ఎమ్మెల్సీ ఎన్నికలోలన బీజేపీ అభ్యర్థి ఏవీఎన్‌రెడ్డి విజయం టీచర్లలో పేరుకుపోయిన ప్రభుత్వ వ్యతిరేకతకు నిదర్శమని, ఇప్పటికైనా కేసీఆర్ కళ్లు తెరిచి టీచర్ల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని మండల బీజేపీ నాయకులు సాబ్లే సంతోష్‌సింగ్, సోలంకి ప్రశాంత్, రాథోడ్ రాజశేఖర్, బాక్రే శేఖర్, శ్రీను అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నియంతృత్వ, నియంత పోకడలకు పోయే ఈ బీఆర్ఎస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని, రాబోయే సాధారణ ఎన్నికల్లోనూ ఈ ఫలితాలే పునరావృతమవుతాయన్న విశ్వాసాన్ని ఉపాధ్యాయులు అందించారన్నారు. టీచర్ల సమస్య పరిష్కారానికి మేం మరింత ఉధృతంగా పోరాడేందుకు ఈ విజయం ప్రేరణనిస్తుందన్నారు.

## ఉట్నూర్ ఎస్సైకి స్వర్ణోత్సవ మెడల్ అందజేత

ఉట్నూర్, ప్రభాతవార్త:

ఉట్నూర్ మండల ఎస్సై భరత్ సుమన్‌కు స్వతంత్ర భారత స్వర్ణోత్సవ మెడల్‌ను ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి అందజేశారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో పోలీసు విభాగంలో అత్యుత్తమ ప్రతిభ చూపిన వారికి స్వర్ణోత్సవ మెడల్స్‌ను అందించారు. ఇందులో భాగంగా ఉట్నూర్ ఎస్సైను ఎస్పీ అభినందించారు. తనకు స్వర్ణోత్సవ మెడల్ రావడం సంతోషంగా ఉందని భారత్ సుమన్ అన్నారు.

## పాఠశాలలో బోర్ వేయించిన ఎంపీటీసీ

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని వడూర్ గ్రామంలో ఎంపీటీసీ నిధులతో ప్రాథమిక పాఠశాలలోని బోర్ వేయించారు. పాఠశాలలోనే బోరే వేయించినందుకు పాఠశాల ఉపాధ్యాయురాలు సుధారాణి, సిబ్బంది, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## పక్షులకు నీటి తొట్టెలు ఏర్పాటు చేయండి

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని వేదం పాఠశాలలో విద్యార్థులకు ప్లాస్టిక్ నిర్మూలన, ప్రకృతి, పర్యావరణ, పక్షులు, మొక్కలు, పశువుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే పాఠశాల ఆవరణలో పక్షుల కోసం నీటి తొట్టెలను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో సామాజిక కార్యకర్త జక్కుల వెంకటేష్, పాఠశాల కరస్పాండెంట్ సంతోష్; ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు వేంపల్లిలో మేకల సంత వేలం

హాజీపూర్, ప్రభాతవార్త

మండలంలోని వేంపల్లిలో మేకల సంతను నేడు ఉదయం 10గం॥లకు బహిరంగ వేలం నిర్వహించినట్లు సర్పంచ్ వొలపు శారద, పంచాయతీ కార్యదర్శి సత్తు ప్రతిభ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జడ్పీటీసీ

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండంలోని ఆరేపల్లి గ్రామంలో సుజన్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా జడ్పీటీసీ అనిల్ జాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీటీసీ అనిల్ జాదవ్‌తో పాటు మాజీ ఎంపీపీ గణేష్, సర్పంచ్ పవన్ రాంచందర్, రమేశ్, మాజీ సర్పంచ్ మాణిక్‌రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డ్రై డే... ఫ్రైడే కార్యక్రమంలో ఎంపీపీ

ఉట్నూర్, ప్రభాతవార్త:

మండలంలోని ఘన్పూర్ గ్రామంలో శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఉట్నూర్ ఎంపీపీ పంద్ర జైవంత్ రావు పంచాయతీ నీటి ట్యాంకర్ ద్వారా మొక్కలకు నీళ్లు పట్టించారు. అనంతరం డంపింగ్ యార్డ్‌ను పరిశీలించి అక్కడ తయారు చేస్తున్న వర్మీ కంపోస్టు ఎరువును పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, సీపీఎఫ్ స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ మంగ, కారోబార్ నర్సయ్య పాల్గొన్నారు.

## అగ్రజా టౌన్‌షిప్‌లో ప్లాట్ల వేలం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం అగ్రజా టౌన్‌షిప్ ఆధ్వర్యంలో మావల మండలంలోని బట్టిసావర్గం గ్రామంలో అగ్రజా టౌన్‌షిప్‌లో మిగిలి ఉన్న ప్లాట్లకు మేళా నిర్వహించారు. రాజీవ్ స్వగృహ ఇండ్ల ప్లాట్ల ప్రత్యక్ష వేలం పాటలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో ప్లాట్‌లను ఎక్కువ బిడ్డింగ్ చేసి పలువురికి అలాట్మెంట్ పత్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అందజేశారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్, ఆర్‌డీఓ రమేశ్ రాథోడ్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

**- సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త :



బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలు వ్యతిరేకిస్తూ, సంక్షేమం, మత సామరస్యం, సామాజిక న్యాయం కోసం ఈనెల 23న జరిగే జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవనంలో పార్టీ నాయకులతో కలిసి కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23న ఉదయం 11గంటలకు స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహ మైదానంలో బహిరంగ సభ నిర్వహించబడును. అంతకు ముందు ఉదయం 10గంటల నుంచి 11గంటల వరకు పట్టణంలో ప్రధాన చౌక్‌ల గుండా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలియజేశారు. జన చైనత్య యాత్ర ప్రారంభకులుగా పొలిట్ బ్యూరో సభ్యులు బీ వీ రాఘవులు, యాత్ర రథసారధిగా ఎస్. వీరయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, వక్తలుగా బండారు రవికుమార్, పి.జయలక్ష్మిచ, స్కైలాబ్ బాబు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రజలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నమొళ్ల కిరణ్, పూసం సచిన్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, ఆర్ మంజుల పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడ పాఠశాలల ఎంపిక పోటీలు

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఉమ్మడిజిల్లా స్థాయి క్రీడా పాఠశాలల ప్రవేశ ఎంపిక పోటీలు శుక్రవారం ఉట్నూర్ కే బీ కాంప్లెక్స్ మైదానంలో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఐటీడీఏ ఏపీఓ ఆత్రం భాస్కర్ పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. క్రీడా పాఠశాలల గిరిజన విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు వారిని అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. రెండు సంవత్సరాలు కరోనా వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురైన వాటిని అదిగమించి ఈ ఏడాది జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ జగన్, గిరిజన క్రీడల అధికారి కె. పార్థ సారథి, ప్రధానోపాధ్యాయులు రాథోడ్ ఉత్తమ్, పీడీలు లక్ష్మణ్, పవార్, మధుమాదన్, ఆర్. శ్రీనివాస్, రవీందర్, జయవంత్‌రావు, ఆర్ గణేష్, రాములు, కోచ్‌లు సునంద, లక్ష్మి, శివ, శేఖర్, కార్తీ, గోవింద్ రావు పాల్గొన్నారు.

## హెల్త్ కేర్ ఆస్పత్రి ప్రారంభం

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఐబి చౌరస్తాలో హెల్త్ కేర్ ఆస్పత్రి సాయి కృష్ణ మెడికల్, జనరల్ స్టోర్స్‌ను ఆదిలాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈసందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సలీంపుద్దీన్, లక్కారరం మాజీ సర్పంచ్ మరసుకోల తిరుపతి, జాదవ్ రవి, హనుమాన్ రైస్ మిల్ డాక్టర్ వినోద్, నాయకులు లింగాగౌడ్, దావుల రమేశ్ పాల్గొన్నారు.

# మానవ శరీరంలో కిడ్నీలు చాలా ముఖ్యమైనవి

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



ప్రపంచ కిడ్నీ దినోత్సవ సందర్భంగా ఆర్కేపీ ఓసీ నందు ఉద్యోగులకు శుక్రవారం రోజు ఏరియా ఆసుపత్రి ఆరోగ్య అధికారి లోక్ నాథ్ రెడ్డి కిడ్నీ సమస్యల మీద తీసుకోవాల్సిన జాగ్రత్తలు కిడ్నీ పనిచేయు విధానం, కిడ్నీ వ్యాధికి సంబంధించిన లక్షణాల గురించి ఉద్యోగులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ శరీరంలో కిడ్నీలు చాలా ముఖ్యమైనవి అని ఎందుకంటే మనం తాగే నీరు, తీసుకునే ఆహారం నుంచి శుద్ధి చేసి, శరీరానికి పని చేయని వాటిని మలం లేదా మూత్రం ద్వారా బయటకు పంపేవి కిడ్నీలు మాత్రమే అని, అలాగే రక్తం నుంచి వ్యర్థాలతో పాటు అదనపు ద్రవాలను ఫిల్టర్ చేయడంలో కిడ్నీలు కీలక పాత్ర పోషిస్తాయి, ఓ వ్యక్తికి కిడ్నీ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణైతే వాటి ముఖ్య పనితీరును కోల్పోయినట్టే దీంతో రోజువారీ కార్యకలాపాలు నిర్వహించడం కష్టమవుతుంది ముఖ్యంగా మూత్రపిండాల వ్యాధి తారాస్థాయికి చేరితే వారికి డయాలసిస్ చేయాల్సి వస్తుంది సమస్య మరీ తీవ్రమైతే కిడ్నీ మార్పిడి కూడా చేయాల్సి వస్తుందని మధుమేహం, ఊబకాయం, ధూమపానం, వయస్సు, పాలిసిస్టిక్ కిడ్నీ వ్యాధి, వారసత్వంగా వచ్చే కిడ్నీ వ్యాధులు, గుండె జబ్బులు, పునరావృత కిడ్నీ ఇన్ఫెక్షన్ వంటి కిడ్నీ వ్యాధి తీవ్రం అవ్వడానికి కారణాలుగా పేర్కొన్నారు. అదేవిధంగా ముఖ్యంగా ఇతర వ్యాధులకు వాడే మందులు కిడ్నీల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని అన్నారు. వికారం, వాంతులు, పేలవమైన ఆకలి, బలహీనత, నిద్రలేమి తరుచుగా లేదా తక్కువ మూత్రం, కండరాల తిమ్మిరి, పాదాలు, చీలమండల వాపు, పొడి, దురద చర్మం, రక్తపోటు, ఊపిరిపీల్చుకోలేకపోవడం వంటి సంకేతాలు కిడ్నీ సమస్యలున్న వారిలో కనిపిస్తాయని ఆయన తెలిపారు, --అనంతరం కిడ్నీ సమస్య ఉన్నవారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరిస్తూ....

-కిడ్నీ సమస్యలు ఉన్నవారు డాక్టర్ల సూచన మేరకు తరుచుగా రక్తపోటును తనిఖీ చేయాలి. రక్తపోటు ఎక్కువగా ఉంటే మద్యం వంటి అలవాట్లకు దూరంగా ఉంటే ఉత్తమం

-ఒకవేళ కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మధుమేహం ఉంటే దాని నిర్వహణ చాలా ముఖ్యం. ముఖ్యంగా రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటే కిడ్నీ ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

-కిడ్నీ వ్యాధిగ్రస్తులు ముఖ్యంగా బరువును అదుపులో ఉంచుకోవాలి. బరువు నిర్వహించడానికి ప్రతిరోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని సూచిస్తున్నారు

-ధూమపానం వంటి అలవాట్లు ఉంటే కిడ్నీ వ్యాధుగ్రస్తులు వాటి నుంచి దూరంగా ఉండాలి. ధూమపానం ఊపిరితిత్తులపైనే కాకుండా కిడ్నీ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని గుర్తుంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కెపి ఓసి మేనేజర్ వెంకటేశ్వర్లు, టిబిజికెఎస్ పిట్ సెక్రటరీ రాజ్‌కుమార్, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త :




కాగజ్‌నగర్ మండలంలోని ఈజ్‌గాం నజ్రూల్‌నగర్ విలేజ్ నెం.5 జడ్పీఎస్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం షీటీం సేవలపై అవగాహన కల్పించినట్లు షీటీం ఏఆర్ఎస్ఐ శ్రీనివాస్‌తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమ్రం భీం జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు షీటీం, ఆధ్వర్యంలో షీటీం సేవల వినియోగింపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. షీటీం పనితీరు. షీటీం సేవలపై మహిళల అక్రమ రవాణా, మహిళల హెల్ప్‌డెస్క్, బాల కార్మికులు,బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వేధింపులు,లింగ సమానత్వం, తదితర వాటి గురించి విద్యార్థులకు వివరించారు. మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం. 8712670565 కాల్ చేయాలన్నారు. మహిళల భద్రతకే షీటీం పనిచేస్తుందని షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం కానిస్టేబుల్‌లు సునిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు వీఓఏల టోకెన్ సమ్మె విజయవంతం

వాంకిడి,ప్రభాతవార్త :



వాంకిడి మండలంలోని ఐకేపి వీఓఏలు సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాప్త మూడు రోజుల టోకెన్ సమ్మె రెండో రోజు విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రూ. 10 లక్షల భీమా కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యల సాధనకై చేపట్టిన దీక్షలో మొత్తం సిబ్బంది హాజరైన నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఓఏల మండల అధ్యక్షురాలు వి.స్వామి, మండలంలోని వీఓఏలు రవిదాస్, సంతోష్, చంద్రకాంత్,పద్మ,శారద, బొజ్జురావు, తదితరులు పాల్గొన్నారు.

## మృతిచెందిన బాలిక కుటుంబానికి పరామర్శ

బెజ్జూర్, ప్రభాతవార్త :

బెజ్జూర్ మండలంలోని గబ్బాయి గ్రామానికి చెందిన గిరిజన బాలికల ఏలాది వెన్నెల (13) ఉట్నూర్‌లోని ఏకలవ్య మోడల్ స్కూల్‌లో 8వ తరగతి



చదువుతూ రక్తహీనత, ఇతర ఆరోగ్య సమస్యలతో రెండు రోజుల క్రితం మరణించిన బాలికల కుటుంబాన్ని శుక్రవారం బీజేపి నియోజకవర్గ నాయకులు డాక్టర్ పాల్వాయి హరీస్‌బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా బాలిక ఆరోగ్యం బాగా లేదని కేవలం నాలుగు రోజుల క్రితం కుటింభీకులకు సమచాఆరం అందించి స్కూల్ ఉపాధ్యాయుల నిర్లక్ష్యం వల్ల బాలికల ప్రాణం మీదికి వచ్చిందని వారన్నారు. ఐటిడిఏ పీఓ బాలిక మృతి సంఘటనపై పూరిస్థాయి విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు.అలాగే బాలిక కుటుంబానికి అండగా నిలిచి 5 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. పరామర్శించిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ తాళ్ల రామయ్య, ప్రధాన కార్యదర్శి ఉమ్మెర బాలకృష్ణ ఎలాది నారాయణ, మెరుగు బాపు ఉన్నారు.

## ఫీజుల పేరిట పిల్లల్ని వేధిస్తే కఠిన చర్యలు

### - డీసీపీఓ మహేష్

చింతలమానేపల్లి,ప్రభాతవార్త :



ఫీజుల పేరిత పిల్లల్ని వేధిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా బాలల సంరక్షణ అధికారి బూర్ల మహేష్ అన్నారు. మండలంలోని రవీంద్రనగర్-1 గ్రామంలో ఉన్న శ్రీనికేతన్ పాఠశాలలో ఓ విద్యార్థిని ఫీజుల పేరిట పాఠశాల యాజమాన్యం చితకబాధారన్న ఆరోపణలతో శుక్రవారం పాఠశాలలో తల్లి దండ్రులు, యాజమాన్యంతో మాట్లాడారు. పాఠశాల యాజమాన్యాన్ని హెచ్చరించారు. పిల్లలను రక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఫీజుల పేరిట పిల్లలను దండించడం బాలల హక్కుల ఉల్లంఘనగా పరిగణించి జువైనల్ జస్టిస్ యాక్ట్ 2005 సెక్షన్ 82 ప్రకారం పాఠశాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ ఇంచార్జి ప్రవీణ్ ఉన్నారు.

## తపస్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :




హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల తపస్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ ఏవీఎన్ రెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపొందిన సందర్భంగా శుక్రవారం నిర్మల్ జిల్లా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సవ సంబరాలను నిర్వహించుకున్నారు. అనంతరం తపస్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను తీర్చడంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం క్రియాశీలకంగా వ్యవహరిస్తోందని అన్నారు.

## పరీక్ష కేంద్రం తనిఖీ చేసిన డిఐఈవో

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండల కేంద్రంలోని ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్షలను జిల్లా మాధ్యమిక విద్యాశాఖ అధికారి జాదవ్ పరశురాం తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ పకడ్బందీగా అమలు చేయఆలని సూచించారు. ప్రశ్నపత్రాలు, జవాబు పత్రాలు చేరవేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. ఇందులో జిల్లా పరీక్షల కమిటి సభ్యులు రవికిరణ్, తుకారాం, తహసిల్దార్ శ్యామ్‌సుందర్, ముధోల్ ఎస్సై తిరుపతి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కైసర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆయుర్వేద వైద్య శిబిరం

నస్పూర్, ప్రభాతవార్త

నస్పూర్ పట్టణంలోని మనోరంజన్ సముదాయ్‌లో నేడు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు శ్రీరాంపూర్ ఏరియా డిజియం(పర్సనల్) అరవింద రావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీర్ఘకాలిక రోగాలు, బిపి,షుగర్‌లాంటి వ్యాధులు, కీళ్ల నొప్పులు, నడుము నొప్పులు వంటి సమస్యలకు పరీక్షలు నిర్వహించి, మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

## పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

పెంచికల్‌పేట్, ప్రభాతవార్త :



పెంచికల్‌పేట్ మండల కేంద్రంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక తహసీల్దార్ సరిత హాజరై రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రయాణికుల సౌకర్యార్థం పోలీసులు విధులతో పాటు ప్రత్యేక ప్రజా సేవలో భాగస్వాములు అవుతున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు చౌదరి తిరుపతి, ఎంపిటిసి దూగుంట రాజన్న, సర్పంచ్ చంద్రమౌళి, నాయకులు నగునూరి శ్రీనివాస్, పోలీసు సిబ్బంది, ప్రజలు ఉన్నారు.

## 20న మండల సర్వసభ్య సమావేశం

సిర్పూర్(టి),ప్రభాతవార్త :

సిర్పూర్ (టి) ఎంపీడీఓ కార్యాలయంలో ఈనెల 20వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రాజేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు తమ నివేదికలతో హాజరు కావాలని కోరారు. సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

# రెండో రోజు ప్రారంభమైన భట్టి విక్రమార్క పాదయాత్ర



బోథ్, ప్రభాతవార్త: సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన హత్ సే హత్ జోడీ అభియాన్ యాత్ర గురువారం రాత్రి ఇచ్చోడ మండల కేంద్రానికి చేరుకుంది. రాత్రి అక్కడే బస చేసిన భట్టి విక్రమార్క రెండో రోజు శుక్రవారం మండల కేంద్రం నుంచి యాత్రను ప్రారంభించారు. ఈయాత్ర దుబార్‌పేట్, పట్వారీగూడ, మాదపూర్, రాయిగూడ, సుంకిడి మీదుగా సిరికొండ మండలానికి చేరుకున్నారు. అక్కడ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నుంచి ప్రభుత్వం ఇప్పటికి 18లక్షల కోట్లు పెట్టిన 86శాతం ఉన్న బడుగు, బలహీన వర్గాలకు ఎలాంటి లబ్ది చేకూరలేదన్నారు. తొమ్మిది సంవత్స రాల పాలన కేసీఆర్ కుటుంబం తప్ప ఎవరూ లభ పడలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మద్యం విచ్చలవిడిగా ప్రవహిస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే బెల్ట్‌షాపులను లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఇప్పటి వరకు ఒక్క ఎకరానికి కూడా నీరు పరించలేదని వ్యవసాయ భూములకు పరే నీరంతా కాంగ్రెస్ హయంలో కట్టిన ప్రాజెక్టల ద్వారా వస్తున్నావే తప్ప ఇప్పుడు నీరు నిధులు నియామకాలు రాలేవు అని అన్నారు. కేంద్రంలో మోడీ మిత్రుడైన అధాని ఆర్థికంగా ఎదగడానికి మాత్రమే కృషి చేస్తున్నామని తెలిపారు.

# 2024 నాటికి నెట్ జీరో ఎనర్జీ సంస్థగా సింగరేణి

**-సింగరేణి వాడుతున్న థర్మల్ విద్యుత్‌కి సమానంగా సోలార్ విద్యుత్ ఉత్పాదన**

**-450 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి**

**-సంస్థ చైర్మన్, ఎండి ఎన్.శ్రీధర్**

నస్పూర్ ప్రభాతవార్త




2024వ సంవత్సరానికల్లా సింగరేణి సంస్థ తాను వినియోగించే విద్యుత్‌కు సమానంగా సోలార్ విద్యుత్‌ను స్వయంగా ఉత్పత్తి చేస్తూ నెట్ జీరో ఎనర్జీ సంస్థగా అవతరించనుందని, ఈ మేరకు సంస్థ ప్రణాళిక బద్దంగా ముందుకు పోతుందని, 2024 నాటికి ఏడాదికి తాను వినియోగిస్తున్న విద్యత్‌కు సమానంగా 700 మిలియన్ యూనిట్ల సోలార్ విద్యుత్తును ఉత్పత్తి చేస్తూ సరికొత్త మైలురాయిని చేరుకోనుందని సంస్థ చైర్మన్ ఎండి ఎన్.శ్రీధర్ తెలిపారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు శుక్రవారం న్యూఢిల్లీ నుంచి నిర్వహించిన దేశవ్యాప్త బొగ్గు కంపెనీల సమీక్ష సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. సింగరేణి సంస్థ తన 42 గనులు, దాదాపు 43 వేల మంది కార్మికుల కాలనీల అవసరాల కోసం ప్రతి ఏడాది 700 మిలియన్ యూనిట్ల విద్యుత్తును తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్ కో నుండి కొనుగోలు చేస్తూ వినియోగిస్తుందని, ఈ విద్యుత్ ఖర్చులను పూర్తి స్థాయిలో తగ్గించుకోవడం కోసం సింగరేణిలో సోలార్ విద్యుత్ ప్లాంట్లను పెద్ద ఎత్తున నెలకొల్పడం జరుగుతుందన్నారు. సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా, పర్యావరణ హిత చర్యగా ఇప్పగికే 224 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లను సింగరేణి వ్యాప్తంగా నెలకొల్పి ఏడాదికి 350 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని, తద్వారా ఇప్పటికే సింగరేణి వినియోగిస్తున్న విద్యుత్తులో 50 శాతం ఆదా చేకూరిందన్నారు. 2024 నాటికి సింగరేణి వినియోగిస్తున్న మొత్తం 700 మిలియన్ యూనిట్ల విద్యుత్తుకు సమానంగా సోలార్ విద్యుత్తును ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, మొదటి దశలో నిర్ధేశించుకున్న 300 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను ఈ ఏడాది జూన్ చివరికల్లా పూర్తి చేయనున్నామని, తద్వారా మరో 120 మిలియన్ యూనిట్ల సోలార్ విద్యుత్ అందుబాటులోకి వస్తుందన్నారు. తమ రెండవ దశలో భగంగా మరో 150 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లను భూపాలపల్లి, మందమర్రి తదితర ఏరియాల్లో మరో ఏడాదిలోగా ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, వీటి నుండి మరో 230 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఈ ప్లాంట్లు 2024 నాటికి పూర్తవుతాయని, తద్వారా సింగరేణి సంస్థ తన విద్యుత్ అవసరాలకు తగిన విధంగా 700 విలియన్ యూనిట్ల వార్షిక సోలార్ విద్యుత్తును ఉత్పత్తి చేసే స్థాయికి చేరుతుందన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ఈ అండ్ ఎండి. సత్యనారాయణ రావు, జియం(కో ఆర్డినేషన్) ఎం.సురేష్, చీఫ్ ఆఫ్ పవర్ విశ్వనాథరాజు, సింగరేణి సోలార్, థర్మల్ పవర్ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గుండి వంతెన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

**జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు**

ఆసిఫాబాద్,ప్రభాతవార్త :



కుమ్రం భీం జిల్లాలోని ఆసిఫాబాద్ మండల పరిధిలో నిర్మిస్తున్న గుండి వంతెన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. నిర్మాణంలో ఉన్న గుండి వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం వార్షాలతో పిల్లర్ల పై నుండి వరద నీరు వెళ్లడంతో కొంతమే దెబ్బతిన్నాయని, వంతెన నిర్మాణాన్ని రీ డిజైన్ చేసి నూతనంగా రీ టెంబర్ ప్రక్రియ నిర్వహించి నూతన గుత్తేదారులకు పనులు అప్పగించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని వివిధ మండలాలను కలుపుతూ ప్రజలకు ప్రయాణాన్ని సులభతరం, చేసేందుకు వంతెన నిర్మాణం జరుగుతుందని ఈనెల 15వ తేదీలోగా నిర్మాణ పనులు పూర్తిచేసే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టిసారించలాని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ రాంమోహన్, సంబంధిత శాఖ అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలి

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :




గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలి, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, జీవో నెంబర్ 11 లేదా 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఐఏటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగె ఉపేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం నంబాలలో గ్రామ పంచాయతీ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు రూ. 15,600, బిల్ కలెక్టర్లకు, ఎలక్ట్రీషియన్‌లకు, వాటర్‌మెన్‌లకు రూ. 19,200, కారోబార్లకు రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీఆర్‌సి ప్రకారం 30 శాతం వేతనాలు పెంచాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని లేని పక్షంలో ఏఐటీయూసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్‌స యూనియన్ (ఏఐటీయూసి) అధ్యక్షుడు జి.శంకర్, కార్యదర్శి దుర్గం వెంకటేశం, నాయకులు పోశం, శ్రీనివాస్,సుబ్బయ్య, స్వామితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని జాదవ్ కుమార్తె వివాహానికి, సుద్దగూడ పటేల్ కుమార్తె వివాహానికి, అనంతరం వెనునగర్‌లోని ప్రేమ్‌సింగ్ కుమార్తె వివాహానికి, తిరుమల గార్డెన్, హెచ్‌కేజేఎన్ గార్డెన్‌లో జరిగిన, హస్నాపూర్‌లో జరిగిన వివాహాలకు ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమె వెంట ఉట్నూర్ మండల ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**-జిల్లా అధ్యక్షులు గడుగు మహేందర్**

-కలెక్టర్ వినతి పత్రం అందజేత



ఆదిలాబాద్, ప్రభాతవార్త: పేపర్ లీకులతో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని జిల్లా అధ్యక్షులు గడుగు మహేందర్ అన్నారు. బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్ ఆమరణ నిరాహార దీక్ష ఫలితమే గ్రూప్-1, ప్రిలిమ్స్ రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్ పోరాటానికి తలొగ్గి గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌ను రద్దు చేసిందన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పోరాడుతున్న పోరాటానికి మద్దతుగా బహుజన సమాజ్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా కమిటీ అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జిలు జంగు బాపు, రత్నపురం రమేష్; జిల్లా అధ్యక్షులు గడుగు మహేందర్ అన్నారు. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పోశెట్టి, జిల్లా మహిళ కన్వీనర్ ప్రేమకల, బోథ్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ సృజన్ పాటిల్,జైనథ్ మండల ప్రెసిడెంట్ రావుల పొచ్చన్న పాల్గొన్నారు.

# ఈ నెల 18న 1వేయి 156 క్వింటాళ్ల పి.డి.ఎస్ బియ్యం బహిరంగ వేలం

**-జిల్లా అదనపు కలెక్టర్(పౌర సరఫరాలు) డి. మధుసూదన్ నాయక్**

మంచిర్యాల కలెక్టరేట్, ప్రభాతవార్త

జిల్లాలో జిల్లా పౌరసరపరాల శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించినప్పుడు స్వాధీన పర్చుకున్న పి.డి.ఎస్ బియ్యంను ఈ నెల 18న బహిరంగ వేలం వేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్(పౌర సరఫరాలు)డి. మధుసూదన్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వివిధ సందర్భాలలో జరిపిన తనిఖీల్లో స్వాధీన పర్చుకున్న 1వేయి 156 క్వింటాళ్ళ పి.డి.ఎస్ బియ్యం బెల్లంపల్లిలోని ఎం.ఎల్.ఎస్ పాయింట్‌లో భద్రపరచడం జరిగిందని, ఇందుకుగాను ఈ నెల 18వ తేదీన ఉదయం 11గం॥లకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్(పౌర సరఫరాలు) చాంబర్లో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనే వారు తాము ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ పి.డి.ఎస్ బియ్యం, చక్కెర, గోధుమలు వ్యాపారం చేసేవారు/ రైస్ మిల్లర్లు కానీ అయి ఉండరాదని, బేవరేజెస్ కార్పొరేషన్, పౌరసరఫరాల సంస్థ వారు పాల్గొనవచ్చని తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వ్యక్తులు 2 లక్షల 50 వేల రూపాయల ధరావత్తు సొమ్ము జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, మంచిర్యాల పేరు మీద డిడి తీసి వేలంలో పాల్గొనాలని, వేలం ముగిసిన అనంతరం చెల్లించిన పైకమునకు రశీదు తీసుకుని సొమ్ము తిరిగి ఇవ్వబడుతుందని, బహిరంగ వేలంలో ఎక్కువ పాట పాడి అరనమత పొందిన వారికి సరుకును స్వాధీన పర్చుట జిల్లా అదనపు కలెక్టర్ ఉత్తర్వులకు లోబడి ఉంటుందని, జిల్లా అదనపు కలెక్టర్ అనుమతి జారీ చేసిన 24 గంటలలోపు పాటకు సంబంధించిన మొత్తం పైకం చెల్లించి సరుకును స్వాధీన పరుచుకోవాలని తెలిపారు. బహిరంగ వేలం తుది నిర్ణయము వేలం జరిపించిన అధికారికి ఉంటుందని తెలిపారు.